# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 13 / 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు :అసాముల సమన్వయ కమిటి,రాజన్న సిరిసిల్ల.

విషయము : ప్రస్తుతం విద్యుత్ టారీఫ్ కుటీర పరిశ్రమలో లోడు 4వ కేటగిరిలో 10 హెచ్.పి.ల నుండి 20 హెచ్.పి. ల వరకు పెంచుట గురించి.

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | మా మనవి ఏమనగా, మేము సిరిసిల్ల పద్మశాలి కులమునకు చెందిన వారము. తెలంగాణలో ప్రస్తుతము సిరిసిల్లా జిల్లాలో 25,494 పవర్లూంలు, మిగితా తెలంగాణ అన్నీ జిల్లాలో కలిసి 10,394 పవర్లూమ్స్ కలవు. మా యొక్క జీవనోపాధి కడు పేదరికంలో నడుస్తున్నది. సిరిసిల్ల పట్టణములో 1999 నుండి ఇప్పటి వరకు 386 మంది చేనేత, పవర్లూం కార్మికులు ఆకలి చావులతో చనిపోయినారు. మరియు ఇతర జిల్లాలో సుమారు 30 మంది వరకు చేనేత - పవర్లూం కార్మికులు చనిపోయినారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యుత్తు 4వ కేటగిరి క్రింద 10 హెచ్.పి.ల వరకు సబ్సిడి కూడా వర్తింప జేస్తున్నది. కాని ప్రస్తుతం చేనేత - పవర్లూం కార్మికుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నది. గడిచిన 10 సంవత్సరాల నుండి ఈ యొక్క 4వ కేటగిరి విద్యుత్ సబ్సిడిని విద్యుత్ మండలి ఏమి మార్పు చేయ లేదు. కాని గత ప్రభుత్వాన్ని 10 సంవత్సరాల నుండి మేము 4వ కేటగిరిలో 20 హెచ్.పి.ల వరకు విద్యుత్ వినియోగానికి తీసుకు రమ్మని కోరినాము. కాని అమలు కాలేదు. చేనేత పవర్లూం పై ఆధారపడి జీవిస్తున్న కార్మిక వర్గం జీవనం కొనసాగించుటానికి చాలా ఇబ్బంది అవుతుందిగత 10 సంవత్సరాల నుండి చేనేత - పవర్లూంలలో మార్పు వచ్చినందున, అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగం అధికంగా పెరిగింది. ఇప్పటి జీవన విధానానికి సరిపోయే వేతనాలు వచ్చేందుకు పవర్లూమ్కు విద్యుత్ వినియోగం పెరుగుచున్నది. కనుక ఇట్టి అధిక విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో యుంచుకుని, 4వ కేటగిరి క్రింద 20 హెచ్.పి.ల విద్యుత్ సబ్సిడి అందుబాటులోకి తెచ్చి, చేనేత - పవర్లూం కార్మిక వర్గాన్ని కాపాడ గలరని మనవి ప్రస్తుత పరిస్థితులలో 2023 ఏప్రిల్ నుండి చేనేత పవర్లూమ్స్ విద్యుత్ టారీఫ్ విషయంలో వచ్చిన సమస్య గురించి పవర్లూమ్స్ పూర్తిగా స్తంభించి పోయినాయి. ప్రస్తుతం వ్యాపారం పూర్తిగా నిలిపి వేయడం జరిగింది. ప్రస్తుతం మేము ఇప్పుడు ఉన్న పరిస్థితులలో విద్యుత్ బిల్లు 3వ కేటగిరిలో వేసినందున, బిల్లు చెల్లించ లేక | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరం విద్యుత్ రిటైల్ సరఫరా ధరలు మరియు దానికి సంబంధించిన కేటగిరీల వారిగా నియమ నిబంధనలు జారీ చేయుదురు అట్టి నియమ నిబంధనల ప్రకారం విద్యుత్ వినియోగదారులకు సర్వీసులు కేటాయించడం జరుగుతుంది. ఇట్టి విషయంలో తదుపరి గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ఏమైనా ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాల ప్రకారం 4వ కేటగిరికి సంబంధించిన లోడు పరిమితిని పెంచుతూ ఆదేశాలు జారీ చేసినచో , అట్టి ఆదేశాలు అమలుచేస్తాం. |

| | | |
|---|---|---|
| | పోతున్నాము. కావున మీరు దయామయులై ఇట్టి సమస్యను తొందరగా పరిష్కరించి, 20 హెచ్.పి.ల వరకు సబ్సిడితో కూడిన విద్యుత్తు అందించ గలరని మా యొక్క ప్రార్ధన. మా యొక్క వ్యాపారం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నెల ఒక్కంటికి 6,50,00,000/- రూ॥ల వరకు జి.ఎస్.టి. చెల్లిస్తున్నాము | |

ఎక్. శ్రీనివాస్ 19/10/24

పరిపాలనా సంచాలకుల

సెస్ లి॥ సిరిసిల్ల